తహసీల్దార్ కార్యాలయం తనిఖీ 3

# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం। 5। జూలై। 2025 పేజీలు 5



# ఆస్పత్రి సూపరింటెండెంట్, డ్యూటీ డాక్టర్‌కు షోకాజ్ నోటీసులు

## విధులలో నిర్లక్ష్యం



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతిని ఆగస్ట్ 4 విధులలో నిర్లక్ష్యం వహించిన జుక్కల్ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ,డ్యూటీ డాక్టర్ కు షోకాష్ నోటీస్ ఇవ్వాలని డిసిహెచ్ఎస్ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా జుక్కల్ మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు.వైద్య సిబ్బంది డ్యూటీ రిజిస్టర్ ను పరిశీలించారు.ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్, డ్యూటీ డాక్టర్ విట్టల్ లు అందుబాటులో లేకపోవడంతో అగ్రహం వ్యక్తం చేశారు .వర్షాకాలం అనేక వ్యాధులతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలు కొరకు వస్తూ ఉంటారు ఇలాంటి సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోతే పేద ప్రజలకు ఎవరు వైద్యం చేస్తారని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ కు మరి డ్యూటీ డాక్టర్ కు షోకాజ్ నోటీస్ అందించాల్సిందిగా డిసిహెచ్ఏస్ డాక్టర్ విజయలక్ష్మిని కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జుక్కల్ తాసిల్దార్ తదితరులు ఉన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి





బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 4. చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ చివరి ఆయకట్టు వరకు నీరు అందటం లేదని రైతుల అభ్యర్థన మేరకు చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించి పైప్ లైన్ లీకేజీ వలన చివరి ఆయకట్టు వరకు నీరు అందటం లేదని సంబంధిత అధికారులకు,నిర్వాహకులకు పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేశారు .
వ్యవసాయానికి సాగునీరు అవసరాల కొరకు మంజీరాలో చెక్ డ్యాం నిర్మించుకున్న సందర్భంగా మంజీరాలో పుష్కలంగా నీరు ఉన్న కానీ పైపు లైను లీకేజీ వలన పంటలకు సాగు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి, కావున పైప్ లైన్ లీకేజీలు తొందరగా పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, అదేవిధంగా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలు నీరు అందక ఎండుతున్న సందర్భంగా రేపు నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసి పంటలను రక్షించాలి అని సి ఈ శ్రీనివాస్ ని ఆదేశించారు రేపు ఉదయం నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు సి ఈ శ్రీనివాస్ తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



సిరికొండ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) బిజెపి బీఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక.సిరికొండ మండలం ఉమ్మడి కొండాపూర్ గ్రామం నుండి సోమవారం రూరల్ ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నట్లు వెల్మ భాస్కర్ రెడ్డి తెలిపారు. చేరిన వారిలో ఆకుల శ్రీనివాస్, సంజయ్ గౌడ్, గురుజల అక్షయ్, డాక్టర్ సురేష్, ఎండి రఫీ, లక్ష్మణ్, సంతోష్, పి రవి, ఆకుల రవి, ఆకుల ప్రవీణ్, నిద్దర నరేష్, శ్రీకాంత్, మల్లేష్, ముమ్మిడి సతీష్, కలిగోట లక్ష్మణ్, జీవరత్నం, సాలోమోన్, శ్రీకాంత్, రమేష్, ముక్కిరి సాయిలు, సంపంగి రమేష్, మొగిలి లక్ష్మణ్, బంద ప్రభాకర్, ఆకుల సుధాకర్, మొదల మహేందర్, బట్టు మైపాల్, మోహన్ నాయక్, కాశీరాం, నిమ్మల సతీష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్, కిషోర్ గౌడ్, గౌసుద్దీన్, ఎల్లయ్య, ఆకుల జగన్, ఇరాక్, కేతావత్ రామ్ సింగ్, సీతారాం, సిరికొండ యువజన ఉపాధ్యక్షుడు జీవనాయక్, తదితరులున్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన డబుల్ బెడ్ రూమ్ బాధితులు

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్, ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ సుమారు 50 కుటుంబాలకి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చింది, కానీ ఇండ్లకు పట్టాలు ఇవ్వడం మరిచారు, కావున ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలవడం జరిగింది సమస్యలు 1, ఇండ్లకు పట్టాలు మంజూరు చేయాలని 2, ఆరు స్తంభాలు చిన్నది ట్రాన్స్ఫారం బుడ్డి, 3, త్రాగునీరు సమస్య పరిష్కారం కొరకు ఒక బోరు మంజూరు చేయాలని డ్రైనేజీ సమస్యను పూర్తిచేయాలని, ఎమ్మెల్యే గారిని కలవడం జరిగింది ఎమ్మెల్యే గారు స్పందిస్తూ 20 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ సాయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, సిపిఎంఎల్ పార్టీ నాయకులు లక్కపత్రి రాందాస్, గంట రాజేందర్, గొల్ల రాంబాబు, పెద్ద సాయిలు, సాయాబ్ హుస్సేన్, ముని పుష్ప, డి మీనా, ఎస్.కె సమీనా బేగం, జగ్గు దాస్, ఎడపల్లి సాయిలు, బెస్త బుచ్చన్న సుంకర లక్ష్మి, కృష్ణవేణి సుమారు బాధితులు 50 మంది పాల్గొన్నారు

## డీజే నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు



మాక్లూర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) డీజే నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు. సోమవారం ఉదయం మాక్లూర్ పోలీస్ స్టేషన్లో డీజే యజమానులకు మీటింగ్ ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా డీజేలను ఉపయోగిస్తే డీజేలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## రూరల్ ఎమ్మెల్యే ను కలిసిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండలంలోని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా వారిని కలిసినారు అనంతరం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కి సమాచారం ఇయ్యగా ఆయన గ్రామ అభివృద్ధి పై అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో ఆయనను సన్మానించారు ఇట్టి కార్యక్రమం లో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు వివిధ కులాల పెద్దమనుషులు పాల్గొన్నారు.



## ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన సన్రైస్ హాస్పిటల్



ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్, ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన సన్రైజ్ హాస్పిటల్ యజమాన్యం, అనంతరం పేదవారికి ఉచిత మందులు ఇస్తూ ఉచితంగా చెకప్ చేసి వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు, అనంతరం డాక్టర్ మాట్లాడుతూ పేద నిరుపేదలకు ఈ వైద్యాన్ని మేము అందిస్తున్నట్లు ఆయన అన్నారు ఎవరికైనా పెద్ద పరీక్షలు కావాలంటే మా సండడి హాస్పిటల్ లో పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వీడీసీ సభ్యులు గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ మాజీ అధ్యక్షులు యూత్ సభ్యులు పాల్గొన్నారు

## చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

ఎడపల్లి ఆగస్ట్ 04.(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన సిరి గంధపు శ్రీనివాస్,(శ్రీను) (35) అనే వ్యక్తి సోమవారం గ్రామ సమీపంలోని చెరువులోకి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిగంధపు శ్రీనివాస్ ఉదయం పూట చేపల వేటకు వెళ్లి చెరువులో పడుతుండగా చేపలు పట్టే వల( కంద్రేలు) అతని కాళ్లకు చుట్టుకోవడంతో ప్రమాదవశత్తు ఆయన నీటిలో మునిగిపోయి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి గంగారాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

## అంగన్వాడీ సరుకులు అక్రమ రవాణా చేసిన వారిపై కేసు నమోదు

ఎడపల్లి ఆగస్ట్ 04.(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారు (నాయాబాది,) మూడవ నెంబరు అంగన్వాడి కేంద్రం నుండి సుమారు మూడు రోజుల క్రితం అక్రమంగా బియ్యం తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్న సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల రమ తెలిపారు. అంగన్వాడి కేంద్రం నుండి 40 కిలోల బియ్యం, పాల ప్యాకెట్లు, బాలామృతం **అక్రమంగా సైకిల్ పై** తరలిస్తుండగా కాలనీ వాసులు పట్టుకున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, ఆయమ్మ కోడలు మమత, సైకిల్పై బియ్యం తీసుకెళ్తున్న షేక్ అబ్దుల్లా పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగినా ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలు కూడా నమ్మదగ్గ సమాచారం తమకు అందించాలని ఎస్సై సూచించారు.





## ఢిల్లీకి సిరికొండ కాంగ్రెస్ నాయకులు

సిరికొండ ఆగస్టు 4( ప్రజా జ్యోతి) ఢిల్లీ తరలి వెళ్లిన సిరికొండ కాంగ్రెస్ నాయకులు. బీసీ రిజర్వేషన్ కోసం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ధర్నాకు సిరికొండ మండలం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ రిజర్వేషన్ డిక్లేర్ చేయాలని ఢిల్లీలో ధర్నా తలపెట్టగా సిరికొండ కాంగ్రెస్ నాయకులు వీరికి మద్దతుగా బయలుదేరి వెళ్లారు. మండల అధ్యక్షుడు బాకారం రవి, జిల్లా యూత్ నాయకుడు ఉమ్మాజీ నరేష్, దేగం సాయన్న, చిన్న వాల్గొట్ మాజీ సర్పంచ్ లింబన్న తదితరులు బయలుదేరి వెళ్లారు.

## ఏపీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రాంచ్ మేనేజర్లు



సిరికొండ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) సిరికొండ ఏపీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రాంచ్ మేనేజర్లు. సిరికొండ మండలానికి నూతనంగా ఏపీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన మెట్టు సువర్ణను సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెద్ద వాల్గొట్ బ్రాంచ్ మేనేజర్ నారాయణ, న్యావనంది బ్రాంచ్ మేనేజర్ ఈశ్వరరావు, గడ్కోల్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి గౌడ్ మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించి బ్యాంకులో మహిళలకు ఇస్తున్న రుణాల గూర్చి పలు విషయాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## పౌల్ట్రీ యూనిట్ పరిశీలన

కమ్మర్ పల్లి. ఆగస్టు 4,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి లో మహిళా సంఘ సభ్యురాలి ద్వారా నిర్వహిస్తున్న పౌల్ట్రీ యూనిట్ ను ఏపీడీ మధు సుదన్, డీపీఎం రాచయ, పరిశీలించడం జరిగింది. గ్రామాలలో మహిళ సంఘాలలో ఉన్న ఆసక్తిగల సభ్యులను బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ నిర్వహించే విధంగా చేయాలని సిబ్బందికి సూచించడం జరిగింది. అందుకోసం మండలానికి 250 యూనిట్ల గాను ఒక్కొక్క యూనిట్ కి 2000 చొప్పున 5 లక్షల రూపాయల రుణము ఇచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్ కుమార్ సీసీలు రవికుమార్ అలేఖ్య వివోఏలు పాల్గొనడం జరిగింది.

# తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



రెంజల్, ఆగష్టు 04(ప్రజాజ్యోతి): రెంజల్ మండల తహసిల్దార్ కార్యాలయాని సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, పరిశీలించారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన సమస్య ల పరిష్కారం ఏ విధంగా జరుగుతుందో సిబ్బంది కి అడిగి తెలుసుకున్నారు.సమస్య ల పరిష్కారం తొందరగా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ కు ఆదేశించారు. కాకపోవడంపై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 14వ తేదీ గడువు ముగిస్తున్న నేపథ్యంలో తక్షణమే స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తహసీల్దారుని ఆదేశించారు.అయన వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహాతో,తహసీల్దార్ ఆసియా ఫాతిమా, ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, అరుణ్, ఫారిన బేగం తదితరులు పాల్గొన్నారు.



## హలో బీసీ చలో ఢిల్లీకి

## కాంగ్రెస్ కార్యకర్తలు

(నిజామాబాద్ జిల్లా) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి హలో బిసి చలో ఢిల్లీ కి గడ్డమీద 42 శాతం రిజర్వేషన్లు సాధించుట కొరకై బయలుదేరిన నిజామాబాదు రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ యువ నాయకులు ఉమ్మజి నరేష్ నిజామాబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి వినోద్ జక్లాంపల్లి మండల పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఎక్స్ ఎంపీపీ అప్పల రాజన్న సిరికొండ మండలం ప్రెసిడెంట్ బాకారం రవి రోహిత్ మహిపాల్ బోన్ల అరుణ్ చింతలూరు హనుమాన్లు మరియు సీనియర్ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



రెంజల్, ఆగష్టు 04(ప్రజాజ్యోతి ): రెంజెల్ మండల పరిధిలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి అందుబాటులో లేని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించి అందుబాటులో లేని సిబ్బంది కి తానే స్వయంగా ఆబ్సెంట్ వేసి, ఆబ్సెంట్ కు గల వివరాలను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

ఆర్మూర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ పోషణ మాసం లో భాగంగా ఐసిడిఎస్ శాఖ నిర్వహణలో భాగంగా సామూహిక అన్నప్రాసన తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు.అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి నుండి వచ్చే ముర్రా పాలు ఎంతో శ్రేష్టమైనవిగా ఉంటాయని పుట్టిన పిల్లలకు శక్తిని అందిస్తుందని ఎవరు కూడా పుట్టగానే డబ్బా పాలు ఇవ్వద్దని తల్లిపాలే పుట్టిన పిల్లలకు పట్టిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఆర్మూర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ నళిని, అన్నారు. అనంతరం బాలింతలకు గర్భవతులకు అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు గోలి కరుణ జ్యోతి,అరుణ, గంగ చిన్ను ఉదయ్ శ్రీ, ఆయలు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.





## 72 గంటల దీక్షకు బిఆర్ఎస్ నాయకులు

ఎడపల్లి ఆగస్ట్ 04.(ప్రజాజ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కొరకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాదులో 72 గంటలపాటు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా సోమవారం ఎడపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. తరలివెళ్లిన వారిలో మండల మాజీ ఎంపీపీ కొండేంగల శ్రీనివాస్, మాజీ వైస్ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, తాజా మాజీ ఎంపీటీసీలు అరుగుల వనజ నాగరాజు, షేక్ జావిద్ బాబా, బద్దోళ్ల పద్మా ముత్తన్న, రాచర్ల శేఖర్ రాజ్, మోబిన్, కొండ సాయన్న,అత్తుల శంకర్, రవీందర్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు

## వ్యక్తిగత అవసరాలకు మళ్లింపు!

### ప్రజల తాగునీటి హక్కు హరించడంపై గ్రామస్థుల ఆగ్రహం

రాజంపేట ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామపంచాయతీకి చెందిన గళ్ళబోరు వాటరు గ్రామంలో ప్రభుత్వం ఖర్చుతో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోరు కనెక్షన్‌ను తొలగించి, వ్యవసాయ భూములకు నీరు మళ్లించడంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారు ఆరోపిస్తున్నదేమంటేకొంతమంది స్థానిక ప్రభావవంతులు, అధికారులతో కుమ్మక్కై, ఈ బోరు కనెక్షన్‌ను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని. దీని వల్ల గ్రామంలోని సాధారణ ప్రజలకు తాగునీటి కొరత తలెత్తగా, రోజూ వందల మీటర్ల దూరం నుంచి నీరు తీసుకురావాల్సిన దుస్థితిలో మహిళలు కష్టపడుతున్నారు. "పేద ప్రజల కోసం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసిన నీటి వనరులను కొందరు దుర్వినియోగం చేయడాన్ని సహించం. గ్రామ కార్యదర్శి సహా బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి," అంటూ గ్రామ పెద్దలు మండిపడుతున్నారు. గ్రామస్థులు జిల్లా కలెక్టర్, మండల అభివృద్ధి అధికారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, తక్షణం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## కేజీబీవీలో ఆరోగ్య శిబిరం

రాజంపేట, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని పీహెచ్‌సి పరిధిలో జంగంపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహంలో (కేజీబీవీ) ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, వసతిగృహంలోని 57 మంది బాలికల ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, ఇందులో 42 మంది విద్యార్థులకు అవసరమైన మందులు అందజేశామని తెలిపారు. బాలికల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించడమే శిబిర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్న ఆమె, తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ శిబిరంలో సూపర్వైజర్ మంజూర్, ఏఎన్ఎంలు గంగామని, శ్రీలత, హాస్టల్ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు. హాస్టల్ సిబ్బంది శిబిర ఏర్పాటుకు సహకరించారు.

## గాంధారిలో.. ఆరోగ్య శిబిరం

గాంధారి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో (కేజీబీవీ) ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ మహమ్మద్ డా, గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వసతిగృహంలోని బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, ఇందులో కొంత మంది విద్యార్థులకు అవసరమైన మందులు అందజేశామని తెలిపారు. బాలికల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించడమే శిబిర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నరు , తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, కస్తూర్బా హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు 352 మంజూరు

### - మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్..



దోమకొండ జూలై 4. (ప్రజా జ్యోతి) దోమకొండ మండల కేంద్రంలో 352 నూతన రేషన్ కార్డులు మరియు ఆడిట్ చేసిన కార్డులు 1841 మంజూరయ్యాని మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ తెలిపారు. 11 సంవత్సరాల తర్వాత అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చారు.మరియు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయి. దోమకొండ కు 170, లింగుపల్లి 29, అంచనూర్ కు 43, చింతామణి పల్లి 5, ముత్యంపేట్ 6, సంగమేశ్వర్48, అంబర్పేట్ 39, సీతారాం పూర్ 12, ఇట్టి నూతన రేషన్ కార్డులు చేయించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో నూతన రేషన్ కార్డులు ఇచ్చినందుకు, సీఎం రేవంత్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు , సలహాదారులు షబ్బీర్ అలీ కి మంత్రివర్గానికి జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, మాజీ విండో చైర్మన్ నర్సారెడ్డి డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సంగమేశ్వర్ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అప్పు తీర్చమని ఇంటికి తాళం

- మామ అప్పు తీర్చాలంటూ వేధింపులు..?
- మాకు తెలవకుండా ఇల్లు రిజిస్ట్రేషన్..?
- వికలాంగుడు అని చూడకుండా గెంటేశారు..?
- అధికారులు న్యాయం చేయాలి



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 4. (ప్రజాజ్యోతి) కుటుంబసభ్యులు తీసుకున్న అప్పును కోడలు, కొడుకు తీర్చ లేదంటూ ఇంటి నుండి గేంటూ వేసిన వైనం కామారెడ్డి జిల్లా మున్సిపల్ పరిధిలోని 19 వార్డ్ చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పాత విశ్వనాథం కూతురు దివ్య తారక మంజుల వాళ్ల మామకు పాత విశ్వనాథం లక్ష రూపాయలు 2015 వ సంవత్సరంలో అప్పుగా ఇచ్చి కొడుకు కోడలు కు తెలియకుండా తమ ఇల్లును రిజిస్ట్రేషన్ చేయించుకొని మీ మామ మాకు అప్పు చెల్లించ లేదంటూ ఇంటి నుండి కొడుకును కోడలు పిల్లలను గెంటి వేసారని నా కొడుకు వికలాంగుడు అయినప్పటికీ ఎంత బ్రతిమిలాడిన వినకుండా ఇంటి నుండి బయటకు గెంటి వేసి ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారని మా మామ తీసుకున్న అప్పుకు మాకు ఎలాంటి సంబంధం లేదు అని మాకు తెలియకుండా ఇల్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఉదయం నుంచి ఏమి తినకుండా నేను మా పిల్లలు మా భర్తతో సహా ఇంటి ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు.



## భూమిని పరిశీలించిన ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థ సింహారెడ్డి

గాంధారి ఆగష్టు 4(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలో సోమవారం రోజు ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థ సింహ రెడ్డి పర్యటించడం జరిగిందని తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంక్ భూమిని ఐకెపి ఏపిఎం ప్రసన్న కుమార్, సర్వేయర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహ రెడ్డి కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు

రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి) రామారెడ్డి పోలీసులు గూకుల్ తండా ప్రాంతంలో సోమవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా పోసానిపేట గ్రామానికి చెందిన తంకరి రాజేందర్ ట్రాక్టర్ ఏపీ 25 ఏడి2757, ట్రాలీ నెంబర్ ఏపీ 25 ఏపీ3595 గల ట్రాక్టర్ ద్వారా ధర్మారం చెరువు శివారులో ఇసుకను అక్రమంగా పోసానిపేట గ్రామానికి వెళ్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేయడమైనదని స్థానిక ఎస్సై లావణ్య తెలిపారు.

## ఎస్సై కి సన్మానం

సదాశివనగర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ ను సోమవారం యాచారం టిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు మంగ్య నాయక్, సీనియర్ నాయకులు రమేష్ నాయక్, లచ్చిరాం నాయక్, సక్రు నాయక్, మాజీ చైర్మన్ బి.మంగ్య నాయక్, బి ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు. మాలోత్ పరశురాం బాబు, పీర్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.






## ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

ఎల్లారెడ్డి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని దావల్ మల్కాపూర్ గ్రామంలో సోమవారం వన మహోత్సవంలో భాగంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ, గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ షాకీర్ హైమద్ మాట్లాడుతూ.. వన మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని ఈతముక్కల యొక్క ప్రాముఖ్యత గురించి ఎక్సైజ్ శాఖ అధికారులు గౌడ కులస్తులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ఉపాధి హామీ ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి, గౌడ సంఘం నాయకులు సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలోని డి.ఎస్.పి కార్యాలయం పరిశీలన



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 4. బాన్సువాడ పట్టణ కేంద్రంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించే సబ్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, రూ.54 లక్షలతో డీఎస్పీ కార్యాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించిన శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి కార్యాలయాల నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్టరుతో వివరాలు తెలుసుకొని నాణ్యత లోపం లేకుండా నిర్మించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ డి.ఎస్.పి విఠల్ రెడ్డి , ప్రవీణ్ రెడ్డి బాన్సువాడ పట్టణ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు.





## ప్రభుత్వ పాఠశాల సందర్శన

భిక్కనూరు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం బస్వాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సోమవారం సందర్శించారు.సరస్వతి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన షెడ్డు అసంపూర్తిగా ఉండడంతో తిరిగి పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని సలహాలు సూచనలు ఇచ్చారు.



## సన్మానం

సదాశివనగర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ ని మండల బిజెపి నాయకులు మార్యదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, తిరుమల చక్రధర్ గౌడ్, సీనియర్ నాయకులు మార రమేష్ రెడ్డి, మోహన్ రాజ్, జిల్లాల రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గంగాధర్, సాగర్ రెడ్డి, కోట్ల రమేష్, క్యామ నరేందర్ పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ కోసం చలో ఢిల్లీ



రామారెడ్డి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) బీసీ రిజర్వేషన్ సాధనకై ఢిల్లీ తరలి వెళ్లాలి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 45 శాతం బీసీ రిజర్వేషన్ కొరకు,కేంద్ర ప్రభుత్వం,ఆమోదించాలని, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో నేడు నిర్వహిస్తున్న ధర్నాకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెల్లి ,రిజర్వేషన్ పోరాటంలో పాల్గొనవలసిందిగా రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి, నా రెడ్డి స్వచ్ఛంద వ్యవస్థాపకులు, కాంగ్రెస్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్, నా రెడ్డి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వ్యవసాయ అధికారి రాజలింగం పర్యటన

గాంధారి ఆగష్టు 4(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలో సోమవారం రోజు వ్యవసాయ అధికారి రాజలింగం ఏఈఓలతో కలిసి సోయాబీన్, పత్తి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పొలాల్లో ఉన్న తెగుళ్ల, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంతేకాకుండా, నేరల్, చేద్మల్ గ్రామాలలో ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలను కూడా తనిఖీ చేసి, రైతులకు నాణ్యమైన ఎరువులు, మందులు మాత్రమే అందించాలని దుకాణదారులకు సూచించారు.



## పోచారం ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని వినతి

నాగిరెడ్డిపేట్,ఆగష్టు4(ప్రజాజ్యోతి): ఖరీఫ్ సాగుకు సంబంధించి , రైతులు వరి నాట్లు వేసేందుకు, వేసిన వరి నాటును రక్షించుకునేందుకు పోచారం ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయాలని సోమవారం తహశీల్దార్ శ్రీనివాసరావుకు మండల రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్,ఎల్లారెడ్డి మండలాల్లో గల రైతులు 95 శాతం పోచారం జలాశయం నీటిపై ఆధారపడి ఉన్నారని, ఈ వర్షాకాలంలో ఇటీవల కురిసిన వర్షాలకుగాను ప్రాజెక్ట్ లోకి 17 ఫీట్ల నీళ్లు నిలువ ఉన్నాయని, పోచారం ప్రాజెక్ట్ ఆయకట్టు కింద కొందరు రైతులు ఇంకా వరినాట్లు వేయలేదని జలాశయం నీటి కోసం ఎదురుచూస్తున్నారని,కాగా ప్రాజెక్టు ఎగువ భాగంలో ఉన్న రైతులు దాదాపు 500 మోటార్లను బిగించి, ప్రతిరోజు సుమారు మూడు ఇంచుల నీళ్లను జలాశయం నుంచి అక్రమంగా తోడేస్తున్నారని, దిగువ భాగంలో ఇప్పటికీ వరి నాటు వేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం 14 ఫీట్ల నీళ్లు నిలువ ఉండగా ప్రాజెక్టు నుండి దిగువకు నీటిని విడుదల చేశారని, ఇప్పుడు ఎందుకు విడుదల చేయడం లేదని, నీటిని విడుదల చేసి రైతులు వ్యవసాయం చేసుకునేందుకు సహకరించాలని రైతు నాయకుడు నరసింహారెడ్డి మండల రైతులతో కలిసి వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు దివిటి రాజదాసు, జయరాజ్, రామకృష్ణ, సురేందర్, మండల రైతులు పాల్గొన్నారు.



# గిరిజన టైటాన్ శిబూసోరేన్

గుమ్మడిలక్ష్మీనారాయణ,
ఆదివాసీ రచయితల వేదిక



రామారెడ్డి 04 ఆగస్టు (ప్రజా జ్యోతి) గిరిజన, అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన శిబూ సోరేన్ (81) ఆగష్టు 4, సోమవారం రోజున ఉదయం ఢిల్లీలోని గంగారాం హాస్పిటల్ లో కన్నుమూసారు. రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ లో భాగమైన గిరిజన తెగల ప్రజలను సాధికార పరచడంలో శిబూసోరేన్ చేసిన కృషి గొప్పది. సంతాల్ గిరిజన తెగకు చెందిన శిబూసోరేన్ 1944, జనవరి 11 న బీహార్లోని రామఘర్ జిల్లా నెమ్రా గ్రామంలో జన్మించాడు. సంతాల్ తెగ గిరిజనులు నివసించే ప్రాంతాలను యూనిట్ గా స్వయం ప్రతి పత్తి కోసం ఝూర?ండ్ ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేశారు.

### గిరిజన తెగలు, అణగారిన వర్గాల ప్రజలకు..!

సాధికారత కోసం 'జార?ండ్ ముక్తి మోర్చా' (జేఎంఎం) సంస్థను స్థాపించాడు. ప్రత్యేకించి సంతాల్ గిరిజనులు నివసించే ప్రాంతాలలో జె.ఎం.ఎం. ఉనికికి గణనీయ కృషి చేసిన నాయకులలో శిబూ సోరేన్ 'దిషోం గురు'(ఈ దేశ నాయకుడు) గా ప్రసిద్ధి కెక్కినారు. గిరిజన నాయకుడు బిర్సా ముండా వారసత్వాన్ని పనికిపుచ్చుకొని జె. ఎం. ఎం సిద్దాంత లక్ష్యంతో శిబూసోరెన్ చిన్న రాష్ట్రాల కోసం పోరాటం సాగించారు. వారి ఫలితమే,భారత దేశంలో ప్రత్యేక ఝూర?ండ్ 28వ రాష్ట్రంగా 2000, నవంబర్ 25 న ఏర్పడింది.

### రాష్ట్రం ఎప్పడిన మొదటి నుండి..!

గిరిజన ఆదివాసీలే ముఖ్య మంత్రులుగా పరిపాలన చేయడం రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ విశిష్టతకు నిదర్శనం. గిరిజన టైటాన్ గా పేరొందిన శిబూ సోరేన్ ఝూర?ండ్ కు మూడవసారి ముఖ్యమంత్రిగా పరిపాలన చేశారు. అలా మూడు సార్లు ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించారు. శిబూ సోరేన్ 2002 నుండి 2019 వరకు దుమ్కా నుండి 8సార్లు లోక్ సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తూ ఒకసారి కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం రాజ్య సభ సభ్యునిగా కొనసాగుతూ అనారోగ్యంతో కన్నుమూసారు. గిరిజన స్వయం ప్రతిపత్తిని సంరక్షించు కుంటూ గిరిజన యువత ఆదివాసీ హక్కుల కోసం పాటుపడటమే ఆయనకిచ్చే ఘన నివాళీ.





## బతుకమ్మ మెట్లు ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యేకు వినతి

నాగిరెడ్డిపేట్,ఆగష్టు04(ప్రజాజ్యోతి) నాగారెడ్డిపేట గ్రామంలోని పటేల్ చెరువులో బతుకమ్మ మెట్లు ఏర్పాటు చేయాలనీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సమస్యను వివరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి సాంక్షన్ అయ్యేలా చర్య తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు నాగిరెడ్డిపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భయమోళ్ల సాయగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పల్లె రాజు వైస్ ప్రెసిడెంట్ కిషన్ స్టాలిన్ సెక్రటరీ గుమస్తా రమేష్ బీసీ సెల్ అధ్యక్షుడు మన్నే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.